గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

దుండిగల్, అక్టోబర్19: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించిన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం...కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం చౌరస్తా సమీపంలోని సాగర్ హోటల్ వద్ద పుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడిఉన్నట్లు శనివారం పోలీసులకు సమాచారం అందింది. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి ఆచూకీ కోసం పరిశీలించగా.. ఎటువంటి ఆధారాలు లభించలేదు. దీంతో మృతదేహాన్ని గాంధీమార్చురీకి తరలించారు. వివరాలు తెలిసిన వారు సూరారం పోలీస్‌స్టేషన్‌లో గాని, 87126 63299 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 19 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శనివారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 41, వంకాయ 35, బెండకాయ 50, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 75, కాకరకాయ 35, బీరకాయ 45, క్యాబేజి 26, ఫ్రెంచ్ బీన్స్ 105, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 23, దొండ 28, చిక్కుడు 65, గోరుచిక్కుడు 35, బీట్ రూట్ 31, క్యాప్సికం 75, ఆలుగడ్డ 37, కీరా 25, దోసకాయ 35, సొరకాయ 25, పొట్లకాయ (1) 23, కందగడ్డ 60, ఉల్లిపొరక 45 , ఉల్లిగడ్డ 50, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 45, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, మునగకాయ(1) 8 నుంచి 10, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 160, వెల్లుల్లి 380, చింతపండు 140, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

ఆరోగ్యమే మహాభాగ్యం..

- స్త్రీ సంస్థ ఆధ్వర్యంలో 3కే రన్ వాకథాన్
- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లిలో '3కే రన్ వాక్‌థాన్' పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కృష్ణారావు, నేటి స్త్రీ సంస్థ ప్రతినిధులు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 19: ఆరోగ్యమే మహాభాగ్యమని, మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా నగరంలో మొదటిసారిగా.. కూకట్‌పల్లిలో ప్రత్యేక పార్కులను అందుబాటులోకి తెచ్చినట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్‌పల్లి రంగధాముని (ఐడీఎల్) చెరువు గట్టుపై నేటి స్త్రీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 3కే రన్ వాకథాన్‌ను ఎమ్మెల్యే కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేక పార్కులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నగరంలో ఎక్కడా లేని విధంగా తయారు చేసిన పార్కులలో వందలాది మంది మహిళలు, చిన్నారులు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో రాణించే సత్తా ఉంటుందని, అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, నిత్యం వ్యాయామం, యోగా సాధన, నడకకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నగరంలో నివసిస్తున్న ప్రజలంతా చక్కటి ఆరోగ్యం కోసం రోజువారి జీవితంలో వ్యాయామం, నడక, యోగా సాధనకు సమయాన్ని కేటాయించాలని కోరారు. ఆరోగ్యానికి మించినది ఏది లేదన్నారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు '3కే రన్ వాక్‌థాన్'ను నిర్వహించిన నేటి స్త్రీ సంస్థ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, స్థానిక నేతలు ఉన్నారు.

రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో పబ్..చర్యలు తీసుకోవాలని వినతి

మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన స్థానికులు

దుండిగల్, అక్టోబర్ 19: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలో రెసిడెన్షియల్ నిర్మాణ అనుమతులతో నిర్మించిన భవనంలో ఎన్ఓసీ పొందకుండానే కమర్షియల్ పబ్ ఏర్పాటు చేయడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ శనివారం మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వే నంబర్ 57, ప్లాట్ నంబర్ 61/పి, బాచుపల్లి మెయిన్ రోడ్డులో హెచ్ఎండీఏ అనుమతులతో జీ+ 5 అంతస్తుల రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతులు తీసుకొని, పూర్తిగా కమర్షియల్ నిర్మాణం చేయడమే కాకుండా చట్ట విరుద్ధంగా బిల్డింగ్ ఎన్ఓసీ పొందకుండానే రెస్టారెంట్, పబ్‌ను ప్రారంభించి నడిపిస్తున్నారని స్థానికులు ఆకుల సతీశ్ తదితరులు ఆరోపించారు. రెసిడెన్షియల్ భవనంలో కమర్షియల్ నిర్మాణం, కమర్షియల్ వ్యాపారం కోసం ఎన్ఓసీ పొందకుండానే బార్ అండ్ రెస్టారెంట్, పబ్ నిర్వహణ కోసం లీజుకివ్వడమే కాకుండా, నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోకుండానే పబ్ ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న ఈ బిల్డింగ్‌ను తక్షణమే సీజ్ చేయాలని, అదేవిధంగా హెచ్ఎండీఏ అనుమతులను నిబంధనలకు విరుద్ధంగా నిర్మించి, ఎన్ఓసీ పొందకుండా ప్రారంభించి, వ్యాపారం నిర్వహిస్తున్నందున అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాజాన్ని చెడు మార్గంలో పట్టించే పబ్ కల్చర్ వల్ల గ్రామీణ వాతావరణం కలిగిన నిజాంపేట్ కార్పొరేషన్‌లో చదువుకునే విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలయ్యే అవకాశం ఉందని, అంతేకాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాల్సిన కొందరు నేతలు అనుమతులు లేని పబ్‌ను ప్రారంభించడం బాధాకరమన్నారు. ఈ విధంగా సమాజాన్ని పెడతోవ పట్టించేలా రెసిడెన్షియల్ భవన నిర్మాణంలో కమర్షియల్ వ్యాపార కార్యక్రమాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అమలేశ్వరీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అది పులి కాదు పిల్లి

మియాపూర్, అక్టోబర్ 19: మియాపూర్ మెట్రో సమీపంలో పులి సంచరించినట్లుగా నెలకొన్న సందేహాలకు అటవీ శాఖ అధికారులు స్పష్టతనిచ్చారు. స్థానికంగా క్షుణ్ణంగా విచారించిన అనంతరం అది పులి కాదని.. అడవి పిల్లిగా తేల్చారు. అధికారుల ప్రకటనతో సమీప ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మియాపూర్ మెట్రో సమీపంలో నడిగడ్డ తండావైపు పులి సంచరించినట్లుగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అయితే శనివారం రంగంలోకి దిగిన అటవీ శాఖ అధికారులు అడుగుల ఆనవాళ్లను బట్టి దానిని అడవి పిల్లిగా నిర్ధారించారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట, అక్టోబర్ 19 : వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని న్యాయవాది యాంజాల రవీందర్‌రెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో మెడిసిటి దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేయగా 22 మందిని ఆపరేషన్ నిమిత్తం దవాఖానకు రీఫర్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు సంతోష్, శహన్‌షా, అజయ్‌వర్మ, దీప్తి, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, సత్యనారాయణ, బాలకృష్ణ, సాయిలు పాల్గొన్నారు.

వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో శ్రీదేవి ముంగర శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి. నృత్యకారులు అనూష, హరిణి, సాయి నిత్య, శ్రావ్య, అన్వి, దీప్తి, జాన్వీలు మామవతు శ్రీ సరస్వతి, గిరిజ కల్యాణం, అమృత వర్షిణి, వారాహి, వాసవి కన్యకా, గురు అష్టకం, అయిగిరినందిని అంశాలను కూచిపూడి నృత్య రూపకంలో నర్తించి అలరించారు. *– కొండాపూర్, అక్టోబర్ 19*

యూనిక్ స్కూల్ దాతృత్వం..

తలసేమియా విద్యార్థికి సాయం

చదువుతోపాటు సాయం చేయడం అభినందనీయమని కుత్బుల్లాపూర్ ఎంఈవో జెమినిరజని అన్నారు. చింతల్ సూర్యానగర్‌లోని యూనిక్ హైస్కూల్‌లో రెండో తరగతి చదువుతున్న యశ్వీర్ చాలాకాలంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న యాజమాన్యం సిబ్బంది, విద్యార్థుల సహకారంతో రూ.6లక్షలు సేకరించారు. కుత్బుల్లాపూర్ ఎంఈవో చేతులమీదుగా శనివారం యాజమాన్య ప్రతినిధులు శివయ్య, నాగభూషణం బాధిత విద్యార్థి కుటుంబీకులకు అందించారు. సేవా భావం ఆచరణలో చూపిన విద్యార్థులు, సిబ్బందిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు వరప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. *– కుత్బుల్లాపూర్, అక్టోబర్19*

వైద్యులు ప్రాణ రక్షకులు

జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న భారత డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ ఎ.రామ్‌కిషన్

మాదాపూర్, అక్టోబర్ 19: మెడికల్ హెల్త్ కేర్ రంగంలో ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి హై బిజ్ టీవి పురస్కారాలను అందించడం గొప్ప విషయమని భారత డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ ఎ.రామ్‌కిషన్ అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో శనివారం ఏర్పాటు చేసిన హై బిజ్ టీవి అవార్డ్సు 4వ ఎడిషన్‌ను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ ఎ. రామ్ కిషన్ విచ్చేసి తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద, మహేశ్వర మెడికల్ కళాశాల వైస్ చైర్మన్ ఆశిస్ మణివణ్ణన్, అపర్ణ కన్‌స్ట్రక్షన్, ఎస్టేట్స్ బ్రాండ్ మార్కెటింగ్ వెంకట్ రవికుమార్ టి, హై బిజ్ తెలుగు, నౌ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.రాజగోపాల్, హై బిజ్ ఎల్ఎల్‌పీ మేనేజింగ్ డైరెక్టర్ జె.సంధ్యారాణిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మెడికల్ హెల్త్ కేర్ రంగంలో ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి వారిక గౌరవ పురస్కారాలను అందించడం గొప్ప విషయమని హై బిజ్ టీవి నిర్వాహకులను అభినందించారు. వైద్య రంగంలో వివేష సేవలు అందించిన 70 మందికి పురస్కారాలను అందజేశారు.కిమ్స్ హస్పిటల్ గ్రూప్ చైర్మన్, డాక్టర్ బి.భాస్కరరావుకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును ప్రదానం చేయగా, ఈఎన్‌టీ రీసెర్చ్ ఫౌండేషన్‌కు బెస్ట్ ఎన్‌జీవో అవార్డు దక్కింది. 48 మంది వైద్య నిపుణులకు లెజండరీ పురస్కారాలను అందజేశారు.

రికార్డు సృష్టించిన కూకట్‌పల్లి ఆర్టీసీ ఉద్యోగులు

ఉద్యోగులకు చిరు కానుకలు అందజేసిన డీఎం హరి

కూకట్‌పల్లి ఆర్టీసీ ఉద్యోగులకు కానుకలు అందజేస్తున్న డీఎం హరి

బాలానగర్, అక్టోబర్ 19 : దసరా ఉత్సవాలను పురస్కరించుకొని కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో ఉద్యోగులకు రికార్డు టార్గెట్‌ను ఛేదించారు. ఈ సందర్భంగా శనివారం కూకట్‌పల్లి డిపో ప్రాంగణంలో కూకట్‌పల్లి ఆర్టీసీ ఉద్యోగులకు డిపో మేనేజర్ హరి శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేసి ప్రోత్సాహకంగా చిరు కానుకలు అందజేశారు. దసరా సందర్భంగా కూకట్‌పల్లి డిపో ఉద్యోగులకు రూ.14.13 లక్షల టార్గెట్ ఇవ్వగా.. 16.10 లక్షలు సాధించి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేసినట్లు డీఎం హరి తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, సావిత్రి సహచర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్స్ అథ్లెట్ సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు

నవంబర్ 24 నుంచి మాస్టర్స్ అథ్లెట్ జిల్లాస్థాయి సెలక్షన్

కొండాపూర్, అక్టోబర్ 19: చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో నవంబర్ 24 నుంచి మాస్టర్స్ అథ్లెటిక్ జిల్లా స్థాయి సెలక్షన్లను నిర్వహించనున్నట్లు మాస్టర్స్ అథ్లెట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ తెలిపారు. శనివారం నిర్వహించిన మాస్టర్స్ అసోసియేషన్ సమావేశంలో ఆయన పాల్గొని వివరాలను వెల్లడించారు. జనవరిలో నిర్వహించే మాస్టర్స్ అథ్లెట్ పోటీల్లో జిల్లా తరపున పాల్గొనే క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. పోటీలలో మెరుగ్గా రాణించి అత్యధిక మెడల్స్ సాధించేందుకు క్రీడాకారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నూనె సురేందర్, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

రెండు నెలల్లో కులగణన జరపాలి

జగద్గిరిగుట్ట సమావేశంలో డీహెచ్‌పీఎస్ నేతలు

జగద్గిరిగుట్ట, అక్టోబర్ 19 : రాష్ట్రంలో రెండు నెలల్లో కులగణన జరపాలని దళిత కుల పోరాట సమితి నేతలు డిమాండ్ చేశారు. శనివారం జగద్గిరిగుట్టలో సమావేశమై కార్యాచరణపై చర్చించారు. ఎస్సీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రకటించినట్లు కులగణన జరపాలన్నారు. రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయింపు, స్థానిక సంస్థల్లో వాటా అమలు కావాలన్నారు. సబ్‌ప్లాను నిధులతో నిరుద్యోగులకు పరిశ్రమల ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. డీఎస్సీ పోస్టుల్లో అన్ని కులాలకు వారి సంఖ్య ఆధారంగా సరైన న్యాయం జరపాలన్నారు. ఏసురత్నం, దుర్గయ్య, వెంకటేశ్, రాములు, సీహెచ్.దాసు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ఎంప స్టేట్ జనరల్ సెక్రటరీగా అనిల్‌కుమార్ ఏకగ్రీవం

కొండాపూర్, అక్టోబర్ 19: తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీగా విద్యా వాణి హైస్కూల్ కరస్పాండెంట్ కె.అనిల్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం శేరిలింగంపల్లి కరస్పాండెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కాగా, అనిల్ కుమార్ గత 30 ఏండ్లుగా మండల స్థాయి అధ్యక్షుడిగా, జిల్లాస్థాయి వైస్ ప్రెసిడెంట్‌గా, రాష్ట్ర స్థాయిలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సమర్థవంతంగా పదవులను నిర్వహించడంతో ఈ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అనిల్‌కుమార్ తెలిపారు.

అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న శేరిలింగంపల్లి అసోసియేషన్ సభ్యులు

వ్యాక్సినేషన్‌తో సర్వైకల్ క్యాన్సర్ నివారణ

రాందేవ్‌రావు వైద్యశాలలో విద్యార్థులకు ఉచిత వ్యాక్సినేషన్ వేస్తున్న వైద్యశాల సెక్రటరీలు మీరారావు, అపర్ణరావు, సీఈవో యోబు, సాఫ్ట్‌వేర్ కంపెనీ వైస్‌ప్రెసిడెంట్ విజయశ్రీ

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 19: వాక్సినేషన్‌తో సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించవచ్చని, 15 ఏండ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా వాక్సినేషన్‌ను వేయించాలని వైద్యశాల సెక్రటరీలు జే.మీరారావు, అపర్ణరావు అన్నారు. శనివారం కూకట్‌పల్లి రాందేవ్‌రావు వైద్యశాల, నేషన్స్ బెనిఫిట్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సినేషన్‌ను వైద్యశాల సెక్రటరీలు జే.మీరారావు, అపర్ణరావు, నేషన్స్ బెనిఫిట్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ పత్తికొండ విజయశ్రీ, కె.చాయాదేవి, భవాని దివ్య, లక్ష్మీకమలాకర్, వైద్యశాల సీఈవో యోబులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వ్యాధి వచ్చిన తర్వాత కంటే ముందుగానే చికిత్స తీసుకోవడం మంచిదని, సర్వైకల్ క్యాన్సర్ నివారించేందుకు వ్యాక్సికేషన్ తీసుకోవాలన్నారు. ఈ వ్యాక్సినేషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని, చిన్నారులకు వ్యాక్సినేషన్ చేయించాల్సిన బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు ఉచితంగా వ్యాక్సినేషన్ అందించడానికి ముందుకు వచ్చిన సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామకృష్ణ, అభినయరెడ్డి, హరీశ్, జగదీశ్, శివకుమార్, మధు, మేరీ మార్గరిట్, శ్రావణి రెడ్డి, శ్రావణి, సయ్యద్‌రఫీ, వైద్యశాల సిబ్బంది మేరీ డెవిడ్, మంతెన కల్పన, రమాదేవి, లలిత, శ్రావణ్‌రెడ్డి, రవీందర్, రామ్, కళ్యాణ్, వసంత, శరత్, రణదీప్, సాయి, యాస్మిన్, సురేశ్‌రాజులు, డాక్టర్లు లక్ష్మి, శ్రావణి, శ్రీవిద్య, ప్రవీణా, శ్రుతి పాల్గొన్నారు.

పతకాల సాధనకు మాస్టర్స్ కృషి చేయాలి

రంగారెడ్డి జిల్లా నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు పతకాలను సాధించి సత్తా చాటాలని మాస్టర్ అథ్లెట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ అన్నారు. మాస్టర్ అథ్లెటిక్ జిల్లా రంగారెడ్డి క్రీడాకారుల ఎంపిక నవంబర్ 24వ తేదీన పీజేఆర్ స్టేడియంలో నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం చందానగర్‌లోని హుడా కాలనీలో మాస్టర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరిలో జిల్లాస్థాయిలో నిర్వహించే పోటీలో జిల్లా నుంచి పాల్గొనే మాస్టర్స్ అధిక సంఖ్యలో పతకాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. సెలక్షన్స్ అనంతరం ప్రత్యేక శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నూనె సురేందర్, ట్రెజరర్ స్వాతి ఉన్నారు. *– మాదాపూర్, అక్టోబర్ 19*

ఘనంగా వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన

బాలాజీనగర్ డివిజన్ స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్‌లో వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో ఆలయ కమిటీ, అసోసియేషన్ సభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 19:బాలాజీనగర్ డివిజన్‌లోని స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్‌లో శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. శనివారం గణపతిపూజ పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, బుత్విక్ వరణము, మంటప దేవతా స్థాపనము, యాగశాల ప్రవేశం పూజలు జరిగాయి. ఆదివారం స్థాపిత దేవతా హవనం, గణపతి అథర్వణ శీర్ష హోమము, నవగ్రహ యోగిని, వాస్తు క్షేత్రపాలక, హోమము, జలాధివాసం, ధాన్యదివాసం, శయ్యాదివాసం, పూష్పాది వాసము పూజలు నిర్వహించనున్నారు. అపార్ట్‌మెంట్స్ ఆవరణలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకల్లో ప్రజలు పాల్గొని స్వామివారి కృపకుపాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు, స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు దోహదం

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతగానో దోహదపడుతున్నాయని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం బాలానగర్ డివిజన్ రాజీవ్ గాంధీనగర్‌కు చెందిన మహ్మద్ కలీమ్ సతీమణికి తన కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి దోహదపడుతుందన్నారు.అనంతరం కలీమ్ సతీమణి కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. *–బాలానగర్, అక్టోబర్ 19*



బాచుపల్లి, శ్రీసాయినగర్ కాలనీలో నీటి సమస్య పరిష్కరించండి

జలమండలి అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

దుండిగల్, అక్టోబర్ 19 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి, శ్రీసాయినగర్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. శనివారం పలువురు నాయకులు జలమండలి డీజీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాయినగర్ కాలనీలో గత రెండు నెలలుగా నీటి సరఫరా లేక పోవడంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, ట్యాంకర్ల నుంచి బకెట్లు, బిందెలతో వేరే ప్రాంతం నుంచి నీళ్లను తీసుకొస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇక్కడున్న వాటర్ వర్క్స్ బోర్డ్, కార్పొరేషన్ అధికారుల నిర్వహణ లోపం, వేరే ఇతర కారణాల వల్ల స్థానికంగా ఉన్న సూపర్‌వైజర్ అవలంభిస్తున్న ధోరణి వలన కొన్ని ప్రాంతాలకు ఎక్కువ నీటిని వదులుతూ మరికొన్ని ప్రాంతాలకు అసలు నీళ్లు వదలకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారన్నారు. కొంతమంది దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇలాంటి ధోరణి మంచిది కాదని, అతడిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ తరపున కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో నిజాంపేట్ అధ్యక్షులు భిక్షపతి యాదవ్, బాచుపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ప్రసాద్‌రాజు, బీజేవైఎం అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పావని, సాయి నగర్ వాసులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

నృత్యంతో అలరించిన కళాకారులు

మాదాపూర్, అక్టోబర్ 19: కళాకారులు నృత్య ప్రదర్శనలతో అలరించారు. అన్నమాచార్య బావనా వాహినిలో శనివారం పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో అన్నమాచార్య బావనా వాహిని విద్యార్థులతో నృత్య ప్రదర్శనల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా నూపుర డ్యాన్స్ అకాడమీ గురువు సరిత, ప్రవీణ విష్య బృందం శ్రీ గణేష శరణం, పుష్పాంజలి, తిల్లై కౌత్వం, ముద్దుగారె యశోద, అష్టలక్ష్మి, శ్రీమన్నారాయణ, అలైపాయుదే, చిన్న కన్నన్, అదీవో అల్లదివో, భాగ్యద లక్ష్మి, తిల్లాన వంటి కీర్తనలకు నృత్యాభినయాన్ని అందించి అలరించారు. అనంతరం కళాకారులకు జ్ఞాపికను అందించి శ్రీవేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదుల వితరణ చేశారు.

సమస్యలు పరిష్కరిస్తున్నాం

తనను కలిసిన మహిళల సమస్యలు తెలుసుకుంటున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

దుండిగల్, అక్టోబర్ 19 : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శనివారం కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ తమ ప్